క్లుప్తంగా

నేటి నుంచి శ్రీరామ నవమి ఉత్సవాలు

కోడేరు: శ్రీరామ నవమి ఉత్సవాలు మంగళవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు రంగినేని జగదీశ్వరావు, ప్రధాన కార్యదర్శి మన్నె శ్రీనివాసురెడ్డి ,అర్చకుడు రాఘవేంద్రశర్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం గణపతిపూజ, వరపూజ, ఎదుర్కోళ్లు, 17 న గణపతి నంది భవాని శంకరుల నవగ్రహ ఆంజనేయ, చెన్నకేశవులకు మహాభిషేకం, అలంకరణ, గణపతిపూజ, పుణ్యావాచనం, సీతారాముల కల్యాణం, సత్యనారాయణ వ్రతం, రథోత్సవం ఊరేగింపు, 18న ఊయల ఉత్సవం మహామంగళహారతి, తదితర పూజలు ఉంటాయని పేర్కొన్నారు.

నేడు కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశం

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో మంగళవారం కాంగ్రెస్ మండల స్థాయి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహిస్తునట్లు మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఏబీవీపీ కన్వీనర్‌గా వెంకటేష్

బిజినేపల్లి : తిమ్మాజీపేట మండల ఎబీవీపీ కన్వీనర్‌గా కావటి వేంకటేష్‌ను నియమిస్తూ జిల్లా కన్వీనర్ కొండ్రెడ్డి చందు, జిల్లా ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ శ్రీశైలం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కావలి వేంకటేష్ మాట్లాడుతూ విద్యా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

శివాలయ అర్చకుడికి సర్టిఫికెట్ అందజేత

తెలకపల్లి: మండలంలోని శివాలయ ప్రధాన అర్చకుడు ఈశ్వర్‌శర్మకు ప్రథమశ్రేణి సర్టిఫికెట్ అందజేశారు. తిరుమల తిరుపతి వేంకటేశ్వర వేద వైదిక పాఠశాల విశ్వవిద్యాలయంలో ఈశ్వర్‌శర్మ వేదవిజ్ఞాన పీఠంలో 2015 నుంచి 2023 వరకు వేద విద్యను అభ్యసించారు. అనంతరం దీక్షాంత పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఇందులో భాగంగా శనివారం తిరుమల తిరుపతి దేవాలయంలో వేద విజ్ఞాన పండితుల వేదిక్ వైస్ చాన్సలర్ రాణి సదాశివమూర్తి, టీటీడీ ఈఓ ధర్మారెడ్డిలు సర్టిఫికెట్‌ను అందజేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

అమ్రాబాద్: మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం ఎంపీడీఓ మోహన్‌లాల్, పంచాయతీ కార్యదర్శి మల్లేష్‌లు సందర్శించి పరిశీలించారు. మండలంలోని కొల్లంపెంట, ఫరహాబాద్, ఈదులబావి, మల్లాపూర్‌పెంట, రాయలేటి పెంట, కుడిచింతలబైలు, చింతలోనిపల్లి, పాతాళగంగ తదితర మారుమూల గ్రామాల్లో ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

మొక్కల సంరక్షణకు చర్యలు

తాడూరు: మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీఓ జ్యోతిపరోసియా అన్నారు. సోమవారం మండలంలోని యాదిరెడ్డిపల్లి పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం నర్సరీని సందర్శించారు. గ్రీన్ మ్యాట్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యదర్శి, సిబ్బంది ఉన్నారు.

ఆర్ఎస్పీ విజయానికి కృషి చేద్దాం

వెల్దండ: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విజయం కోసం మేధావులు, దళిత సంఘాలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నర్సింహ్మముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్ఎస్పీకి మద్దతుగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో కొండల్‌యాదవ్, శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

రూ. లక్ష ఆర్థికసాయం అందజేత



అచ్చంపేట రూరల్: ప్రమాదవశాత్తు మరణించిన సహ ఉద్యోగి కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన టీఎస్ఎస్పీ బ్యాచ్‌కు చెందిన ఏఆర్ ఎస్ఐ బాలీశ్వర్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. సోమవారం తోటి ఉద్యోగులు రూ.లక్ష పోగు చేసి గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను అందజేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు సుజిత్ కుమార్ రెడ్డి, ఈశ్వర్‌నాయక్, జైపాల్ రెడ్డి, దేవేందర్, బాలరాజు, పాండు, ప్రభాకర్, నాగరాజు పాల్గొన్నారు.

పేరుకే క్రీడా మైదానాలు

నిరుపయోగంగా ఆట స్థలాలు



పాల్మూరు పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడామైదానం



ఎంగంపల్లిలో బోర్డుకే పరిమితం అయిన క్రీడాప్రాంగణం

తాడూరు: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పల్లెల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గ్రామాల్లో అనువైన స్థలాలను ఎంపిక చేసి క్రీడా బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం లక్ష్యం బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో మరోలా ఉంది. కొన్ని గ్రామాల్లో స్థలం లేకపోవడంతో పాఠశాలల ఆవరణలోనే క్రీడాబోర్డులు పెట్టారు. మరికొన్ని చోట్ల అప్పటికప్పుడు చెట్లు, ముళ్లపొదలను తొలగించి మైదానాలను చదును చేశారు. ఎంతో ఆర్భాటంగా క్రీడా బోర్డులను ఏర్పాటు చేశారు. అంతాబాగానే ఉన్నా అధికారుల నిర్వహణలోపం కారణంగా మైదానాల్లో కంపచెట్లు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. దీంతో ఆడేందుకు క్రీడాకారులు ముందుకు రావడం లేదు. పేరుకుమాత్రం బోర్డులను ఏర్పాటు చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. మైదానాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలం అయ్యారని గ్రామీణ ప్రజలు విమర్శిస్తున్నారు.

మండలంలో ఇలా..

మండలంలో 24 గ్రామ పంచాయతీలకుగాను 8 గ్రామ పంచాయతీలు మినహాయిస్తే మిగతా గ్రామాలలో బోర్డులకే పరిమితం తప్ప ఎలాంటి వసతులు లేవు. ఎంగంపల్లి, పాల్మూరు, గుట్టపల్లి, మేడిపూర్, ఇంద్రకల్, ఐతోల్, శిర్సవాడ తదితర గ్రామాలలో బోర్డులు దర్శనం ఇస్తాయి తప్ప ఆటలు ఆడేందుకు ఎలాంటి వసతులు లేవు. ఒక్కో మైదానం ఏర్పాటు కోసం ఉపాధిహామీ పథకం కింద రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు వెచ్చించారు.

నీరుగారుతోన్న లక్ష్యం

క్రీడాకారులను ప్రోత్సాహం కోసం ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలు ప్రస్తుతం నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రభుత్వం లక్ష్యం నీరుగారుతోంది. గ్రామ పంచాయతీలకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. క్రీడాకారులలకు అందుబాటులో ఆటవస్తువులు ఉంచకపోవడంతో గ్రామీణ యువత మైదానాలకు వచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు.

వినియోగంలోకి తేవాలి



గ్రామాల్లో ఏర్పాటు క్రీడా మైదానాలను అధికారులు పరిశీలించాలి. ఆట స్థలంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలి. యువత క్రీడామైదానాలకు వచ్చే విధంగా ప్రోత్సహించాలి. క్రీడాసామగ్రి అందుబాటులో ఉంచాలి. క్రీడా మైదానాలు వినియోగంలోకి వచ్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి.

– నిరంజన్, మాజీ సర్పంచ్ అల్లాపూర్

పంచాయతీలకు అప్పగించాం



గత ప్రభుత్వం క్రీడామైదానాలు ఏర్పాటు చేసింది. ఆటస్థలాలు ఏర్పాటు చేయడంతో ప్రభుత్వం నుంచి వచ్చిన క్రీడా సామగ్రిని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు అప్పజెప్పాం. సామగ్రి గ్రామ పంచాయతీలలో సిద్ధంగా ఉంది. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటాం.

– లక్ష్మణ్‌నాయక్, ఎంపీఓ, తాడూరు

మౌలిక వసతులు కల్పిస్తాం




ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ ఓబులేష్, పెద్దకార్పాములలో..

ఉప్పునుంతల: ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పిస్తామని డీఆర్‌డీఓ ఓబులేష్ అన్నారు. మండలంలోని వెల్టూరు, ఈరట్వానిపల్లి గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను సోమవారం డీఆర్‌డీఓ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల వద్ద కూలీల మస్టర్లను తనిఖీ చేశారు. కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పనుల వద్ద త్రాగునీరు, నీడ వసతి కల్పించలని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు సూచించారు. ఎండలు అధికమైనందున కూలీలు తెల్లవారుజామునే పనుల వద్దకు చేరుకొని నిర్దేంచిన విధంగా పనులు పూర్తిచేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటు హక్కు వినియోగం వంటి అంశాలపై కూలీలకు అవగాహన కల్పించారు. వెల్టూర్ గ్రామ నర్సరీని పరిశీలించిన డీఆర్‌డీఓ మొక్కలు లేని ఖాళీ బ్యాగులలో విత్తనాలు నాటి మొక్కలు ఎదిగేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈజీఎస్ ఏపీఓ సుదర్శన్‌గౌడ్, ఈసీ కుర్మారెడ్డి, టీఏలు సింగోటం, రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు దేవేందర్, రాము, పంచాయతీ కార్యదర్శులు ఉమాశంకర్, కళావతి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని పెద్దకొత్తపల్లి, పెద్దకార్పాముల గ్రామాల్లో ఉపాధిహామీ పనులను ఏపీఎం మంజుల పరిశీలించారు. వేసవికాలం దృష్ట్యా ఉదయం 11 గంటల వరకు పని ముగించాలని కోరారు. కార్యక్రమంలో టీఏ మణిరాం, బీసీ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని పాల్మూరు చెరువుకట్టపై నిర్వహిస్తున్న ఉపాధి పనులను కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న పరిశీలించారు. మౌలిక వసలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కూలీలు రాములు, నాగమణి, లక్ష్మయ్య, రాంచంద్రయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అధిక సంఖ్యలో హాజరుకావాలి



మాట్లాడుతున్న వడ్డెర సంఘం నాయకులు

కల్వకుర్తిరూరల్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని రాయల్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే సమావేశానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్‌ను నియమించడం హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా బండల వెంకటస్వామి, కల్వకుర్తి రాములు, చిన్నవెంకటస్వామి, వెంకటేష్, కిష్టయ్య, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి



సాయినగర్‌కాలనీలో మురుగును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్: పట్టణాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని సాయినగర్ కాలనీలో బస్తీబాట నిర్వహించారు. కాలనీవాసుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, తాగునీటి ఎద్దడి లేకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విడతల వారీగా కాలనీల్లో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. అదేవిధంగా పట్టణంలోని కాకతీయ స్కూల్ విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. 2023–24 విద్యా సంవత్సరానికి గానూ అపెక్స్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలింపియాడ్ పరీక్షలో కాకతీయ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచి నాలుగు బంగారు, మూడు వెండి పతకాలు సాధించారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు కోట ప్రణీత్, రుద్రప్రా, ప్రద్యుమాన్, లుప్తిక, వెండి పతకాలను సుహాస్ చౌహాన్, నందీశ్ గౌడ్, అభిమన్యు సాధించారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, రామనాథం, శ్రీనివాసాచారి, సూర్య, రామ్, బాలు, పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనులు పూర్తి చేయాలి



తిమ్మాజిపేటలో పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

బిజినేపల్లి: తిమ్మాజిపేట మండల కేంద్రంలో డివైడర్ నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం అసంపూర్తిగా ఉన్న పనులను కాంట్రాక్టర్, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం తిమ్మాజిపేట మండలంలోని పుల్లగిరి గ్రామానికి చెందిన యువకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ బహదూర్, దానం బాలరాజ్, సహదేవ్, మాధవులు, వరుణ్‌కుమార్, లక్ష్మీనారాయణ, అబ్దుల్ రావూఫ్, నాగసాయిలు, బెన్నీ, భాస్కర్‌గౌడ్, వెంకటయ్య, మల్లేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని ఇంద్రకల్‌లో నూతనంగా నిర్మించిన చెన్నకేశస్వామి ఆలయ ఆవరణలో ధ్వజ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావం కలిగి సమాజంలో మంచి చెడులపై అవగాహన పెంచుకోవాలన్నారు. అంతకుముందు గ్రామంలో ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య, నరేందర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

‘ఓటు వజ్రాయుధం’



మాట్లాడుతున్న రాజేశ్వరి

అచ్చంపేట రూరల్: ఓటు వజ్రాయుధమని, ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమని జిల్లా శిశు సంక్షేమ అధికారి రాజేశ్వరి కోరారు. సోమవారం పట్టణంలోని బాలసదన్‌లో అచ్చంపేట, బల్మూర్ మండలాలకు సంబంధించిన ఐసీడీఎస్ సిబ్బందికి ఈవీఎంపై, ఓటు హక్కు ప్రాధన్యంపై అవగాహన కల్పించారు. ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో డీటీ రేఖ, సీడీపీఓలు లక్ష్మి, దమయంతి, కమల, భాగ్యమ్మ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మల్లు రవికి మద్దతుగా నిలబడదాం



పెద్దకొత్తపల్లిలో మల్లురవిని కలిసిన నాయకులు

పెద్దకొత్తపల్లి: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ మల్లురవికి మద్దతుగా నిలబడదామని మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య సూచించారు. సోమవారం మండల కేంద్రంలో డా మల్లురవిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నాయకులు మెరుగురాజు, శంకర్, ఈశ్వరయ్య, భాస్కర్, శివకుమార్, రమేష్, మల్లేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

తెలకపల్లి: గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పనులను వారంరోజుల్లో పరిష్కరిస్తామని ఎంపీడీఓ కృష్ణయ్య అన్నారు. సోమవారం మండలంలోని గట్టురావిపాకులలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పారిశుద్ధ్యం, వీధిలైట్లు, ఇతర సమస్యలపై గ్రామస్తులతో చర్చించారు. గ్రామంలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం దాసుపల్లిలో ఉన్న నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ మల్లేష్, సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సామాజిక తనిఖీ గ్రామసభలు

లింగాల: మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు ఉపాధి పనులకు సంబంధించి 14వ విడత సామాజిక తనిఖీల గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఆంజనేయులు, ఏపీఓ ఇమాంఅలీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు రూ. 3.17 కోట్ల సంబంధించిన పనులు జరిగాయని, పనులకు సంబంధించి తనిఖీ బృందాలు గ్రామసభలలో నివేదికలను ఉంచుతారని పేర్కొన్నారు. 22న ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక ఉంటుందని తెలిపారు.

ఆలయానికి రూ.36 వేల ఆదాయం

లింగాల: సలేశ్వర జాతరను పురస్కరించుకొని సోమవారం మండలంలోని అప్పాయపల్లిలో నిర్వహించిన టెంకాయల అమ్మకం వేలం పాట ద్వారా రూ. 36 వేల ఆదాయం సమకూరినట్లు ఆంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు రవీంద్రాచారి తెలిపారు. గ్రామానికి చెందిన నెల్లికుదురు శ్రీకాంత్ టెంకాయల విక్రయాలను వేలం పాట దక్కించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి సలేశ్వరం, మాజీ సర్పంచ్ రవీందర్‌నాయక్, శ్రీహరి, గోవర్ధన్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

మన్ననూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తప్పకుండా విజయం సాధిస్తారని డీసీసీ ఉపాధ్యక్షుడు వెంకటరమణ, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎంఏ రహీం ధీమా వ్యక్తం చేశారు. సోమవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పని చేసి ఒక్క అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా ఓట్ల మెజార్టీ కాంగ్రెస్ అభ్యర్థికి వచ్చే విధంగా పని చేద్దామని సూచించారు. సమావేశంలో నాయకులు శివాజీ, హన్మంత్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జగ్గారెడ్డిని కలిసిన నాయకులు

అచ్చంపేట రూరల్: ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమని టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ అడ్వయిజరీ కమిటీ మెంబర్, జిల్లా నాయకుడు బొజ్జ అమరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి, పార్టీ మీడియా చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, భవానీరెడ్డి, వేణుగోపాల్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

కల్వకుర్తిరూరల్: మండలంలోని తర్నికల్ తండా, జీడిపల్లి తండా, వెంకటాపూర్ తండాలలో సోమవారం విస్తృతంగా ఎక్సైజ్ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఒకరిని అదుపులోకి తీసుకుని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామన్నారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ వివేక్, సిబ్బంది మహేశ్, నారియా, పరుశరాం, భీమన్న పాల్గొన్నట్లు తెలిపారు.

తలలేని మేక పిల్ల జననం

కోడేరు: మండలంలోని పస్పుల గ్రామానికి చెందిన తెలుగు హరిజనయ్యకు సంబంధించిన ఓ మేక సోమవారం వింత పిల్లకు జన్మనిచ్చింది. తలభాగం లేకుండా వింత ఆకారంలో ఉండటంతో మేకపిల్లను చూసేందుకు గ్రామస్తులు తరలివచ్చారు. పుట్టిన గంట సమయం తర్వాత మేక పిల్ల మృతి చెందిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

ముగ్గురి బైండోవర్

అమ్రాబాద్: ఎక్సైజ్ తనిఖీలలో పట్టుబడిన ముగ్గురిని సోమవారం అమ్రాబాద్ తహసీల్దార్ సరిత ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ సతీష్ తెలిపారు. శనివారం మండలంలోని పాతాళగంగ, దోమలపెంట గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తుండగా సారా విక్రయిస్తున్న తిరుపతిరెడ్డి, నాగులు, రవిలను అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. రూ.2 లక్షల జరిమానా విధంగా పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం



బిజినేపల్లి మండలం ఖానాపూర్‌లో ప్రచారం చేస్తున్న దిలీపాచారి

కల్వకుర్తిరూరల్: పట్టణంలో బీజేపీ విడుదల చేసిన మేనిఫెస్టోను ఆ పార్టీ నాయకులు సోమవారం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి అవగాహన కల్పించారు. పట్టణంలోని 14, 22వ వార్డుల్లో తిరుగుతూ ఎన్నికల హామీ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నర్సింహా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దుర్గప్రసాద్ మాట్లాడుతూ పేదల సంక్షేమం, దేశ రక్షణ కోసం బీజేపీకి ఓటువేయాలని కోరారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నరెట్ల శేఖర్ రెడ్డి, గంగాధర్‌చారి, బాబిదేవ్, శ్రీకాంత్, చింటు, శివ రామకృష్ణ, గోపాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: దేశాన్ని ఆర్థికంగా, శక్తివంతంగా మార్చగల శక్తి బీజేపీకే ఉందని బూత్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి అన్నారు. సోమవారం మండలంలోని ఖానాపూర్‌లో ఇంటింటికి బీజేపీ ప్రచారం నిర్వహించారు. భూషయ్య, దొమ తిరుపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సింహ్మారెడ్డి, తిరుపతయ్య పాల్గొన్నారు.

వెల్దండ: దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చెదురుపల్లి, బుగ్గకాల్వతండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా దేశంలో బీజేపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మధుసూదన్‌రెడ్డి, వెంకటయ్య, అంతిరెడ్డి, దాసు, పెద్దయ్య, రాజశేఖర్, బిచ్చునాయక్, జీవుల, శారద తదితరులు ఉన్నారు.

మార్చాలలో అంబేడ్కర్ శోభాయాత్ర

తాడూరు: బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం రాత్రి మండలంలోని మార్చాలలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా అంబేడ్కర్ చిత్రపటంతో ర్యాలీగా వెళ్లారు. గ్రామస్తులకు అన్నదానం చేశారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికల్ పాఠశాలలో సోమవారం అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. హెచ్ఎం విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సోదరభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ బ్రహ్మం, ఉపాధ్యాయులు పర్వీన్, కవితలు ఉన్నారు.

జడ్జిని నియమించండి



జస్టిస్ ప్రియదర్శినికి వినతిపత్రం అందజేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

కొల్లాపూర్: పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు సీనియర్ ప్రిన్సిపల్ జడ్జిని నియమించాలని కోరుతూ బార్ అసోసియేషన్ సభ్యులు హైకోర్టు జడ్జిలకు వినతిపత్రం అందజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నె శ్రీహరి నేతృత్వంలో సోమవారం హైకోర్టు జడ్జీలు ప్రియదర్శిని, మాధవీదేవిలకు వినతిపత్రాలు అందజేశారు. అనంతర హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు హన్మంతరెడ్డి, భుజంగరావు, డీఎల్ పాండులను కలిశారు. భూజల భాస్కర్‌రెడ్డి, నిరంజన్, శివారెడ్డి, కురుమూర్తి, రాజేష్, రాఘవేంద్ర ఉన్నారు.

‘బ్లాక్ లిస్టులో చేర్చాలి’

నాగర్‌కర్నూల్‌రూరల్: నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పారిశుద్ధ్య భద్రత సంరక్షణ, పర్యవేక్షణ, నిర్వహణ చూసే ఎస్ఎస్‌సీ ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం పారిశుద్ధ్య కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీఓ నంబర్ 68 ప్రకారం వేతనాలు చెల్లించాలని పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే అందించాలని కోరారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ రఘుకు వినతిపత్రం అందజేశారు. నిబంధల ప్రకారం కార్మికులకు రూ.10200 వేతనం ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7600 చెల్లిస్తున్నారని వివరించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సురేష్, శివశంకర్, కార్మికులు బాలకిష్టమ్మ, రాధ, మణెమ్మ ఉన్నారు.